# ఎవరి పెళ్ళి?

**శ్రీ అవసరాల రామకృష్ణారావు**

'ఏమండీ వాడుశీ'

సుబ్బమ్మగారు చేతిలో కాఫీగ్లాసు పట్టుకునివచ్చి భర్త నడిగింది. ఏవో లెక్కల్లో మునిగి తేలుతున్న రామూర్తి పంతులుగారు యిటు తిరిగి కొంచెం చికాకుగా అడిగారు:

'ఎవరే?'

'ఇంకొకరి సంగతీ యింకొకరి సంగతీ ఎందుకు చెప్తాను? వాడే ఆ భాస్కరం గాడే! సిరి అబ్బకపోయినా చీడ అంటిందని...'

'అబ్బబ్బ! నోరు విప్పితే సామెతలు. ఈ సామెతలు లేకుండా నువ్వు మాట్లాడలేవు కాబోలు? ఇలాగే సందర్భంగానో అసందర్భంగానో ఏదో ఒకటి అంటూంటావు. వాడికి కోపం మొస్తూంటుంది. ఇప్పుడూ అంతే అయ్యింటుంది. అంతేనా?'

'సరే అంతా మీకు తెలిస్తే, నే చెప్పేదేముంది? వస్తా, చేతిలో పనుంది.'

'ఓస్–ఎంతలో ఎంత కోపమే? నీకున్న రాచకార్యాలు నాకు తెలుసు గాని సంగతేమిటో చెబుదూ.'

'అవునండీ, మీకంతా హాస్యంగా ఉంది. 'మనవాడు కదా అని మహారాజుతో చెబితే మరి రెండు తగిల్నియ్యమన్నాడుట' అయినా నాబుద్ధితక్కువగాని నేను మీతో చెప్పడమేమిటి? ఆ కొడుక్కి తండ్రి కాదు మీరూ?'

'అబ్బబ్బ, ఏమిటో చెప్పవే!'

'ఏం లేదండీ యివాళ కార్తీక సోమవారమా, చీకటుంట లేచి గోదావరి కెళ్ళి స్నానం చేసి వచ్చి పూజ చేసుకుందామనుకుంటూంటే భాస్కరం లేచీ లేవగానే పెరట్లోకి వస్తూ నన్ను ముట్టుకున్నాడు. కొంచెం చూసుకోవద్దూ? మళ్ళీ నేనెక్కడ స్నానం చేసేది చెప్పండి? స్నానం చెయ్యకుండా ఆ మయిల గుడ్డతో ఎలా వుండను? చేసింది చేసినా యీ యింట్లో కొరతదానికి వీల్లేదు. ఏమిరా అంటే 'ఈరోజుల్లో యిన్ని ఆచారాలున్న దాన్ని నిన్నే చూశాను' అని పెద్ద లెక్చరూ. నాకు వళ్లు మండింది సుమండీ. 'గుర్రం గుడ్డిదయినా దాణాకు లోటు లేదని' యింట్లో యీరికే పడున్నా లెక్చర్లకేం లోటు లేదన్నాను. దాంతో యింత మొహం చేసుకుని తాగుతున్న, తాగుతూన్న కాఫీ అక్కడ పెట్టేసి వెళిపోయాడు. వాడేం చేసినా బాగానే ఉంటుంది. అయినా ఎందుకన్నానా అని నా ప్రాణం ఉసూరుమంది. కొంచెం వాడ్ని పిలిచి యీ కాఫీ యిద్దురూ'

సుబ్బమ్మగారి మొహంలో రామూర్తి పంతులుగారికి ఆ క్షణం తల్లిప్రేమ గోచరించి అదోకరకమైన పూజ్యభావం ఏర్పడింది.

'అయినా చూడు సుబ్బులూ. నువ్వు యీ ఆచారాలూ, వ్రతాలూ కొంచెం మానుకోవాలి. దీనివల్ల యింట్లో అందరికీ బాధగానే ఉంది – ఏమిటి చెప్పు దీని అర్థం?'

'సరే. 'కంచే చేను మేస్తే' యింక అడగక్కర్లేదు. ఏదో పూర్వకాలపు దాన్ని. నన్నిలా వెళ్ళిపోనీండి. మీ యిష్టం – మీ తండ్రీ కొడుకులు ఏం చేస్తారో' ఆ కాఫీ గ్లాసు అక్కడ పెట్టి సుబ్బమ్మగారు విసురుగా లోపలికి వెళ్ళిపోయింది.

*　　*　　*

రామనాథం వచ్చేసరికి శ్రీనివాసరావు బట్టలు సర్దుకుంటున్నాడు.

'అదేమిట్రా నీనూ ఎక్కడికీ?' అన్నాడు రామనాథం ఆశ్చర్యంగా.

'మా వూరికిరా.'

'అదేమిటీ, యివాళ మధ్యాన్నం రేపు ఆదివారం, యీ రెండ్రోజుల శెలవకీ మీ వూరు వెడతావా? ఎందుకూ?'

ఈ అమాయక ప్రశ్నకు శ్రీనివాసరావూ, గోపాలం నవ్వుకున్నారు.

'రోజుకీ రోజున్నరకీ ఊళ్ళెందుకు వెడతారో పెళ్ళికానివాడు వాడికేం తెలుస్తుందిరా?'

మళ్ళీ యిద్దరూ నవ్వేరు. రామనాథం మనసు అదోలా అయింది.

'ఒరే యిప్పట్లో మీ నాన్న నీకు పెళ్ళి చెయ్యడేమిట్రా?' అని అడిగాడు శ్రీనివాసరావు.

'వాడికిప్పట్లో పెళ్ళెందుకురా కుర్రాడూ!' వెటకారంగా అన్నాడు గోపాలం.

'కుర్రాడూ! ఎందరు కుర్రాళ్ళని అడిగావు కాదు! ఒరే అబ్బీ నీ 'ఏజ్' ఎంతరా?'

'అసలే చస్తూంటే వాడి నెందుకురా అడుగుతావు? వాడి స్కూలు ఫైనలు రికార్డు చూశాను. ట్వంటీ టూ కంప్లీట్ అయ్యాయనుకుంటాను.' అన్నాడు గోపాలం, రామనాథం వైపు ప్రశ్నార్థకంగా చూస్తూ.

'ఒస్తారా బ్రదర్, సిగరెట్లు తెచ్చుకోవాలి' గోపాలం వెళ్ళిపోయాడు.

'ఏంరా రామనాథం? మాట్లాడవేం? నిన్ను చూస్తే జాలేస్తోంది – అయినా యీ పెద్దవాళ్ళకు బుద్ధుండాలి, ఆమాత్రం పిల్లల అవసరాలు గ్రహించవద్దూ? అయినా నాకు తెలియలేదు, మీ ఫాదర్ నీకెందుకు పెళ్ళి చెయ్యడు? వాటీజ్ ది కేస్ విత్ యువర్ ఫాదర్?'

రామనాథం బుర్ర డస్కుమీద పెట్టుకుని కూర్చున్నాడు; మాట్లాడలేదు.

'ఏంరా మాట్లాడవ్? నేను సీరియస్‌గా అడుగుతున్నాను. ఇలాంటి విషయాల్లో మొహమాటపడి లాభంలేదు. నేను రాసేదా మీ ఫాదర్‌కి?'

'ఊరుకోరా బాబూ, ఇంకా పెళ్ళి కావలసిన అన్న లిద్దరున్నారు!'

'మైగాడ్! ఇదా నీ డిఫికల్టీ? అయితే మీ ఫాదర్ వాళ్ళకెందుకు చెయ్యలేదు?'

'మా యింటి పరిస్థితులు వింటే అప్పుడు నీ కర్థమౌతుంది బ్రదర్. మా అమ్మ ఉత్త వెర్రిది. ఆమె పూర్వకాలపుది. ఆవిడ ఆచారాలూ, వ్రతాలూ సాగుతే యింక ఆమెకి రెండోది అక్కర్లేదు. పొద్దుట లేస్తే తల ఆరబెట్టుకోడం, వత్తులు చేసుకోడం – యిలాంటి పనులతో ఆమెకు రెండో విషయం ఆలోచించడానికే టైం ఉండదు, ఇంక మా నాన్న. డబ్బు కళ్ళబడాలి. మమ్మల్ని ముగ్గుర్నీ సంతలో అమ్మి సొమ్ము చేసుకుందామని ఆయన ఉద్దేశం. ఎప్పుడు ఎక్కువ ధర ఒస్తే అప్పుడు అమ్ముతాడు. అంతవరకూ మేమిలా ఉండవలసిందే.'

'మరి మీ బ్రదర్స్ ఏంచేస్తున్నారు?'


'మా పెద్దన్నయ్య మద్రాసులో 'లా'

# ఎవరి పెళ్లి?

చదువుతున్నాడు. నేను స్కూలు ఫైనలు చదువుతూంటేవాడు బియ్యే చదివేవాడు. దాన్నిబట్టి చూసుకో ఎన్ని దండయాత్రలు కొట్టేడో. ఇంక భాస్కరం అన్నయ్య. వాడికి అసలు చదువబ్బలేదు. మొన్న సెప్టెంబరుకి యింటర్ కట్టేడు. ఏమ యిందో మరి!'

'నాకు మీఫాదర్ని చూస్తేకాదుగాని మీ బ్రదర్స్ని చూస్తే ఒళ్ళు మండుతోం దిరా! ఇంత చేతకాని వాళ్ళా మీరు ? ఆయన్ని ఎదిరించడానికి ఒకడికీ దమ్ములు లేకపోయాయా? పెద్దవాళ్ళయేది, వయో వృద్ధులయేది. మంచి కో సం ప్రొ టె స్టు చెయ్యలేకే భారతజాతి యింతఅధోగతిలో ఉందేమో! అందరిమాటకీ ఏంగాని యిన్ని కబుర్లు చె బు తా వ్ నువ్వెలా ఊరు కున్నావ్ రా?'

'ఊరుకోక నన్నేం చెయ్యమంటా వురా?'



ఛాంపియన్
కలములు
అందరు కోరునవి
నెం. 151
నెం. 101
నెం. 102
నెం. 103
నెం. 121
ఉత్తమమైన పనితనం, నాణ్యత గల గ్యారంటీ కలము
కలముల వర్తకు లందరి వద్ద, స్టోర్సు లలోను లభించును.
తయారుచేయువారు:
గుజరాత్ ఇండస్ట్రీస్
లాహార్ చాల్, బొంబాయి-2.

'ఇంత సిల్లీ క్వొశ్చన్ వెయ్యడానికి నీకు సిగ్గులేకపోయిందిరా? మెనారిటీ తీరిన వాడికి ఆమాత్రం అధారిటీ లేదా? ఇదే యింగ్లీషువాడైతే యిలా ఊరుకొంటాడా? నాకేం? మనం వూరుకున్నా ఆడపిల్లను కన్నవాళ్ళు ఊరుకోరు. రమాదేవి ఫాదర్ ఎలాగా మరో సంబంధం చూచుకుం టాడు'

'అదేమిట్రా? అలాఅంటున్నావేమిటి?'

'ఈసంగతి నీకు ఎప్పుడో చెబుదామను కుంటున్నాను. సమయంవచ్చిందికొబట్టి చెబుతున్నాను. మొన్న కంటోన్మెంటులో ప్రసాద్ గారు కనబడి నీగురించి అడిగారు'

'ప్రసాద్ గారే? ఏమన్నారు? మరి యిన్నాళ్ళూ చెప్పలేదేంరా?'

'అలా బిస్ అయిపోకుమరి. వాళ్ళ రమ నీగురించి ఆయనతో చెబుతూంటుందట'

'నిజమే?'

'అనుగో ఆ పొంగే అణుచుకో. మొత్తం మీద ఆ అమ్మాయికి నీమీద యిష్టమున్నట్టు తెలిసింది. అటుపైన నీయిష్టం'

రామనాథం తలలో వెయ్యివాట్సుల బల్బు వెలిగింది. పారిజాతాల్లాంటి పళ్ళూ, పద్మాల్లాంటికళ్ళూ, పనసతొనలాంటి ఒళ్లూ ఎలా, ఎలా వదులుకోవడం?

'అయితే ఏం చెయ్యమంటావురా?'

'ఏమో మరి. ఆయన మాత్రం నిన్ను 'లైక్' చేసినట్టు కనబడింది. మీ ఫాదర్ కి డబ్బుకావాలంటున్నావ్, మీ మదర్ కి ఆచారాలంటున్నావ్. వాళ్ళదంతా ఫారెన్ పోలసీ. ఎలా కుదురుతుందో నాకు తెలీదు. నీకూ తగినంత వయసుంది. ఆలో చించుకో. వస్తానురా బ్రదర్ టైమైంది.'

శ్రీనివాసరావు సంచీ తీసుకుని వెళ్ళి పోయాడు. రామనాథం అటునైపే చూస్తూ ఉండిపోయాడు. అతని మనసులో ఏమి ఆలోచనలున్నాయో చెప్పడంకష్టం.

*　　*　　*

'ఈ గొప్పతనం యీ బీదతనం మనం పుట్టుకతో తెచ్చుకున్నావా చెల్లెమ్మా? డబ్బుతోపాటు మన అభిమానాలకీ ఆదరా లకీ కూడా స్థిరంలేదా? అది చిన్నప్ప ట్నుంచీ వాడిమీదే ఆశ పెట్టుకుంది. వాడు కూడా మీరు చేసుకుంటే వద్దనడు. దాన్ని నీ చేతుల్లో పెడితే నాకు నిశ్చింత. మేమూ పెద్దపెద్ద కట్నాలు యిచ్చుకోలేక పోయినా...'

సుబ్బమ్మగారు యింక ఊరుకోలేక పోయింది.

'దున్నపోతుమీద వర్షం కురిసినట్టు' నామీద ఎందుకు అన్నయ్యా నిష్టూరాలు వదుల్తావ్ ? ఏదో యీ యింట్లో నేనూ ఓ మనిషిలా తిరుగుతున్నానేగాని 'గుడ్డికన్ను మూసినా తెరిచినా ఒకటే' అన్నట్టు యీ యింట్లో నే ఉన్నా లేకపోయినా ఒకటే గదా ? పార్వతిని కోడలుగా చేసుకోడమూ నీతో వియ్యమొందడమూ నాకిప్పటికేనా అయిష్టమౌతుందా ? ఇంతకుముందు ఎన్ని సార్లో యీమాట ఆయనదగ్గిర సూచించాను. 'కందకులేని దురద బచ్చలి కెందుకు ?' అన్నారాయన. నువ్వొచ్చి అడగాలని ఆయన అభిప్రాయం కాబోలు.

'మనసులో మాట మబ్బులో పొద్దు తెలి యవు కదా !'

'బాగుందమ్మా! ఇన్నాళ్ళు ఏదో మొహమాటపడి ఊరుకున్నానుగాని బావేం నాకు కొత్తా ? ఇంట్లో ఉన్నాడా ఇప్పుడే వెళ్ళి అడుగుతానూ !'

ఆంజనేయులు వీధి గదిలోకి వెళ్లేసరికి వినబడ్డ మాటలు యివి. 'సరే పెద్దవాడికి ఎనిమిదికి తక్కువ ఎలాగా రాదు. మూడో వాడికేం బంగారు పిచిక. అందం ఆకా రంతోపాటు సరస్వతి వాడ్ని వరించింది. ఇంక లక్ష్మి పిలవకుండా వస్తుంది. సాధార ణంగా మామగార్లే పిల్లకన్నా ఎక్కువగా పెళ్ళికొడుకుని వరిస్తారు. వద్దన్నా వచ్చి నట్టు పదో పదిహేనో తెచ్చి కాళ్ళదగ్గిర పడేస్తారు. ఇక ఎటొచ్చీ మధ్యవాడే: 'ఎంత పుచ్చు మిరియాలయినా ఏనియాల పాటి చెయ్యవా' అని వాడికేం మొగమహా రాజు. అందరికీ అన్నీ అబ్బుతాయా మరీ ? వాడి విషయంలోనైనా అయిదు సంఖ్యపై మాటేగాని తక్కువరాదు. అంతా మొత్తం ఎంత తక్కువగా చూసుకున్నా పాతిక పై మాటే - పాతిక !'

తనకు స్వాగతం యివ్వకుండా రామ్మూర్తి పంతుల స్వగతం ఏమిటో ఆంజనేయులికి అవగతం కాలేదు.

'ఎవరితో బావా మాటాడుతున్నావ్ ?' రామయ్యపంతులు ఉలిక్కిపడి యిటు తిరిగాడు.

'ఎవరదీ ? ఆంజనేయులా ఏమిటి ?'

'అవును బావా! సరేగాని ఎవరితో మాట్లాడుతున్నావ్ ? ఏమిటా లెక్కలు ?'

'ఏవో ఆఫీసు గొడవలులే. ఏం యిలా వచ్చావ్ ?'

ఆంజనేయులు చేతులు నులుపుకుంటూ అన్నాడు. 'చూడు బావా, చాలా రోజు ల్నుంచి ఓ సంగతి నీకు చెపదామనుకుం

టున్నాను. అదైనా నీకు తెలియనిది కాదులే...'

'ఏమిటీ వ్యాఖ్యానం? ఆ చెప్పే దేదో త్వరగా చెప్పు; నాకు చాలా పనున్నాయ్.'

ఈ మాటతో ఆంజనేయులు మూడొంతులు నిరుత్సాహపడిపోయాడు. అతను లేని శక్తి తెచ్చుకుని యిలా అన్నాడు.

'చూడు. నువ్వు మా ఆనందుకి యీ శ్రావణంలో పెళ్ళి చేస్తావని విన్నాను. మా భాస్కరానికి కూడా వయసొచ్చింది. నువ్వు ఎవరికీ మాట యివ్వకపోతే...'

'ఊఁ యివ్వకపోతే?'

రామయ్య పంతులు ప్రతిమాటా అంత అధికార పూర్వకంగా నిర్లక్ష్యంగా ఎందుకంటాడో ఆంజనేయులకి అర్థం కాలేదు. ఆడపిల్లని కనడం అన్న ఒక్క నేరం అతన్ని ఒకడివద్ద మానాభిమానాలు చంపుకుని ప్రార్థించవలసిన శిక్ష విధించిందా అనిపించింది.

'అదీ, వాడూ చిన్నప్పట్నుంచి కలసి మెలసి పెరిగారు. మా పార్వతికి మా భాస్కరం అంటే పంచప్రాణాలూను. నీ అంతస్థుకు తగ్గట్టు నేను జరపలేకపోయినా నా శక్తివంచన లేకుండా కట్నాలూ, కానుకలూ యిస్తాను. ముద్దూ ముచ్చట్లూ జరుపుతాను. నువ్వు యిష్టపడితే మా ఆనందు పెళ్ళితోనే...'

'ఆపవోయ్ ఆపు. నీ స్థానం ఏమిటి? నా స్థానం ఏమిటి? ఏదో బంధుత్వం కొద్దీ వస్తూపోతున్నావనుకుంటే యింతింత ఆశలున్నాయా నీకు? నేనెవరు, నువ్వెవరు? నీకూ నాకూ వియ్య మేమిటి? ఈమాట అనడానికి కొంచమైనా ఆలోచనా సిగ్గూ లేకపోయాయా నీకు?'


ఆశలు అడుగంటిన అంత్యస్థితిలో, అన్యాయంగా అలుముకున్న అనుభవంలో-కోపానికి కొలతా, బాధకు పరిమితీ ఉండదు. ఆంజనేయులు అలాంటి స్థితిలోనే పడి హద్దులు దాటిపోయాడు.

'ఈ మాటలు అనడానికి నీకే కొంచెమయినా ఆలోచనా సిగ్గూ ఉండవలసింది. ఈ పాపిష్టి డబ్బుతో ఒళ్ళు మర్చి కళ్ళు కనబడక నువ్వెన్నాళ్ళు పరవళ్ళు తొక్కుతావో నేనూ చూడకపోను' ఇంకా ఏదో అనబోయి కిటికీలోంచి వారింపు గమనించి ఆంజనేయులు బలవంతంగా ఆపుకున్నాడు.

'ఛీ-నోర్ముయ్. ఇంకా సిగ్గులేక మాట్లాడుతున్నావ్! ఒరోజు తింటే ఒరోజు పడుకునే మహారాజువి దురదృష్టానికి దుఃఖిస్తూ దూరంగా పడిఉండక, పదిమందిలో తలెత్తుకు తిరుగుతున్నదే చాలక - నాతో వియ్యాని కొచ్చి కయ్యానికి కాలు దువ్వుతున్నావ్! జాగ్రత్త అవతలికి యీడిపించగలను.'

'నువ్వు నన్ను ఈడిపించే దేమిటి? నాలాంటివాడిని ఏడిపించిన ఉసురు నిన్నే యీడిపించగలదు. ఇన్నాళ్ళనుంచి తిరుగు

(55-వ పేజీ చూడండి)



కాపురం చేస్తున్నవాళ్లు. ఐనా వాళ్లకింత వరకూ వాళ్ల భార్యలందరూ గయ్యాళిగంప లన్న విషయం తోచనేలేదు. ఇక్కడున్న వాళ్లల్లో ఏ ఒక్క మగాడు గానీ, తన ఇంటావిడ ప్రవర్తనలో ఫలానా లోప ముందని తెలుసుకోలేక పోతున్నాడు. చూచారా, మేమందరమూ ఎలాటి అజ్ఞానాంధకారంలో అల్లాడిపోతున్నామో! మాకు వెలుగు చూపించవలసిన జ్ఞానభాస్కరులు మీరు."

శరీరంమీద తేళ్ళు, జెర్రులు ప్రాకుతున్నట్టనిపించింది నారాయణకు! అతడు గడగడ వడకిపోయాడు.

అంతవరకూ ఒక మూల కూచొనివుండిన ముసలాయన ఒకడు లేచి నారాయణ దగ్గరగా వచ్చి "ఎందుకయ్యా అలా గ్రుక్కిళ్లు మ్రింగుతావ్! మాకు కావలిసింది ఒకే ఒక మాట. ఈ ఉత్తరం నువ్వు వ్రాసిందా కాదా?" అంటూ పైగుడ్డలో భద్రంగా మూట గట్టుకొనివుంచిన జాబును బయటికి తీసి అతనికి చూపించాడు.

నారాయణకు నిలువెల్ల చెమటబట్టి వస్త్రం, పంచ తడిసిపోయాయ్. ఆ చీకట్లో తన చుట్టూ కూచొనివున్న వాళ్లందరూ అతని కళ్లకు భూతాల్లా కన్పించారు. అభూతాల్ని ఇక మాటల్తో ఏమరించా లనుకోడం వృధా ప్రయాస అనుకొని నారాయణ ఉన్నట్టుండి ఆ ముసలాయన కాళ్లను రెంటిని పట్టుకొని "నన్ను మన్నించండి బాబూ! బుద్ధి గడ్డిమేసి ఈ పనిచేశాను. ఇకమీదట నే నీలాటి పనులు చేయను" అన్నాడు. అనడమేమిటి, ఏడ్చాడు!

కాళ్లబేరానికి దిగిన నారాయణపైన అక్కడున్న వృద్ధులకందరికీ జాలి కలిగింది. "నీది ఒక బ్రతుకేనటయ్యా! ఇకనైనా బుద్ధి తెచ్చుకొని బ్రతుకు" అని వాళ్ళు ఇండ్లకు వెళ్లిపోయారు. కానీ అక్కడున్న యువకులకు మాత్రం నారాయణను ఇంకా కొంచెం ఏడిపిస్తే బాగుండు ననిపించింది. ఈసారి కోరమీసాల యువకుడు ముందుకు వచ్చి "అప్పుడే నిన్ను విడిచిపెట్టేస్తా మనుకొన్నావేమిటి? ముందుంది నీకు ముసళ్ల పండగ! పద లోపలికి. రాత్రంతా ఈ కొట్టులో వుండు. తెల్లవారిశాక నీకు తగిన శాస్తేమిటో ఆలోచిస్తాం" అంటూ నారాయణను గ్రామచావడిలోని ఒక గదిలోనికి తోసి తలుపు వేసుకోబోయాడు. ఇంతలో "ఉండండి. నే నాయనతో ఒక మాట చెప్పాల్సి" అంటూ ఒక మనిషి పరుగెత్తుకుంటూ వచ్చాడు. నారాయణ ఒకసారి తలపైకెత్తి ఆగంతకుణ్ణి చూచి, అవమానాగ్ని తనను నిట్టనిలువునా దహించి వేయగా ఇక నిలువలేక, నిలుచున్న చోటనే కూలబడ్డాడు. వచ్చినవాడు రామనాధం!

రామనాధం గదిలోపలికి వచ్చి "మిస్టర్ నారాయణా! మీరు వ్రాసినజాబుకుబదులు వ్రాయనందుకు మన్నించాలి. అక్షరాల్ని పోల్చి ఆజాబు మీరు వ్రాసిందేనని చెప్పిన వాడు పరమానందం. నాపట్ల ఎంతో దయవుంచి మీరు నాకు చేసిన మేలుకు నేను కలకాలం కృతజ్ఞుడినై వుంటాను. ఇక పది రోజుల్లో నా పెళ్లి జరగబోతుంది. అప్పుడు మీ రాకను ప్రీతితో ఎదురుచూస్తాను" అని బయటికి వెళ్లిపోయాడు. తలుపు మూయబడి తాళం వేయబడింది.

ఆరాత్రి నారాయణ తననీ స్థితికి తెచ్చిన పరమానందాన్ని గానీ, రామనాధాన్ని గానీ తిట్టుకోలేదు. ఆ గ్రామచావడిని ఒక కోటలా దుర్భేద్యంగా కట్టిన వాళ్ళను లోలోపలనే తిట్టుకున్నాడు!

తెల్లవారింది. తెలవారినట్టు తలుపుతీసిన తరువాత నారాయణకు తెలిసింది. ఇద్దరు యువకులు లోపలికి వచ్చి నారాయణ చేతిపైన పేనాతో ఏదో వ్రాశారు. ఒక దొమ్మరముసలిది వచ్చి ఆ గీతలపైన పచ్చ పొడిచింది. "ఇక పో" అన్నా డా యువకుల్లో ఒకడు. నారాయణ చావు దప్పి కన్ను లొట్టపోయిన వాడిలా ఒక్క పరుగుతో ఆ వూరు దాటుకొని చేతిపైన ఏమి వ్రాశారోనని చూచుకొన్నాడు. మూడే మూడక్షరాలు కలిగిన "వెధవ" అనే మచ్చపైన పదం కనిపించిం దతనికి! ★

## ★ ఏమి పెళ్లి? ★

([illegible]-వ పేజీ తరువాయి)

తున్నా నీ ప్రత్యక్షరూపం యిన్నాళ్ళ కాని చూడలేదు. శలవు బాబా!'

ఆంజనేయులు చరచరా వెళ్లిపోయాడు.

ఇలాంటప్పుడు మాట్లాడితే ఏం జరుగుతుందో సుబ్బమ్మగారికి మున్పెప్పు ఏళ్ళ అనుభవముంది. అంతవరకూ అంతా వింటూ అణచుకున్న దుఃఖం అన్నయ్య వెళ్ళిపోగానే ఆడప్రాణం అవడంచేత ఆపుకోలేకపోయింది. ఆస్వరం విని రామయ్యపంతులు యిటు తిరిగేరు.

'ఏం? అన్నగారికి అవమానం జరిగేసరికి అమ్మగారికి అలకొచ్చిందేమిటి? నువ్వూ ఆయన వెనక ముష్టి చిప్పపట్టుకుని వెళ్లలేక పోయావ్ సరిపోను? మూర్ఖులు! తలకు తగని పరుగులు! 'తాదూర సందు లేదు, మెడకో డోలని' తనకి పూటకి తిండానా లేకపోయినా, తన కూతురికి ఘరానా సంబంధాలు కావాలి. ఇదుగో సుబ్బమ్మ కినీదే చెప్పడం. ఇక ముందు యింట్లో ఆ గోచీపాతరాయుడి పేరెత్తావంటే నీకూ నాకూ పేచీ తప్పదు. జాగ్రత్త! అయినా..!'

మాటపూర్తవకుండానే ఆయింటిముందు ఒక బండీ ఆగింది. అందులోంచి చేతిలో పాప ఉన్న ఒక యువతీ, గూడ కట్టుతో ఉన్న ఓ పెద్దమనిషీ దిగేరు. సుబ్బమ్మ గారు యింట్లోకి వెళ్ళిపోయింది. ఆ పెద్దమనిషి దిగుతూనే 'మీరుదా నా రామయ్య?' అని అడిగాడు.

'అవును. ఎవరండీ మీరు?' అన్నాడు రామయ్యపంతులు. ఆ వచ్చినతను యీమాటకి జవాబు చెప్పకుండా బండి వాడికి డబ్బులిచ్చి - ఆ అమ్మాయి చేతిలో పాప నందుకుని

'మొగనా! సిగ్గుపడబోకుమీ, నాయనా పెద్దలు. వందనం కుడు' అన్నాడు.

ఆ అమ్మాయి కొంచం సంకోచిస్తూ రామయ్యపంతులు కాళ్ళమీదకు వంగ బోగా 'అదేమిటి? ఎవరు మీరు? నాకు దండం పెట్టడ మేమిటి?' అన్నా డాయన ఆశ్చర్యంగా.

'కొంతం చెబుతాను. ముందు వందనం సెయ్యనియ్యండి'

మోహిని ఆయన పాదములు కళ్ళ కద్దుకుంది.

'చూడు మీ పాప. అంతా అంబురి మామ. నిండా మీస్వరూపం' ఈసారి రామయ్య పంతులికి నిజంగా ఒళ్ళుమండింది.

'అదేమిటి? ఈ పిల్లాడు నా స్వరూప మేమిటి? ఏమిటీ మాటలు ఎవరుమీరు?'

అయ్యరు కూతురి వైపు తమాషాగా చూసి 'నువ్వు సొల్లు మొగనా' అన్నాడు.

కూతురు ఒక్కసారి తెచ్చుకున్న కోపంతో ఒళ్ళంతా విరుచుకుని.

'ఫో అప్పా! నీకు నిండా వినోదం! నాన్ సొల్లను. నువ్వుదా సొల్లుమీ!

'ఎన్నా మొగనా యిది? శీఘ్రం. నువ్వుదా సొల్లు'

రామయ్యపంతులుగారికి [illegible] తుంది.

'మీసొల్లులు వినలేక నాచెవులు చిల్లులు పడిపోతున్నాయి మహాప్రభో! ఇదెక్కడి అరవసంతొచ్చి పడిందిరా దేముడా!'

ఆ పలుకులు పళ్లు కొరుక్కున్నా ఆ అయ్యరు కొరుకు పడలేదు.

# ★ ఎవరికి పెళ్లి? ★

'ఏమిటు సామీ! ఏం ఎరగనట్టు చెబు తూంటారే! అంత హాస్యమా?'

రామయ్య పంతులికి ఏం మాట్లాడాలో తోచలేదు. అయ్యారే అన్నాడు.

'క్షుద్రవాళ్లు దా అజ్ఞానం చేత ఏదో చేస్తుం టారు మనం పెద్దలము పద్దుకోవద్దూ? ఏమట్లా చూస్తూంటారు! 'మోగనా మీ కోడలు కాదా? అమ్మో, మోగనా! మీ అత్తగారింట్లో పోరమ్మా!' పూర్వుడా పోతును చూస్తే నీతోడా ఆనందం సేతురూ!'

ఈసారి రామయ్యపంతులు ఉరుకోలేక పోయాడు.

'ఎవరు మీరు? ఈపిల్ల నాకోడలేమిటి? మీకేమైనా మతిపోయిందా, తాగొచ్చారా? ఏమిటే అల్లరి?'

'మాటలు నేరుగా రానివ్వండి. నానోదా ఒక పెద్దమనిసి. మద్రాసులో నాకుదా వ్యాపారం ఉండాది. మీ పిల్లకాయ ఆనంద్ యీ పిల్లను మోహంసేసి కాపురం ఉండాడు. నిజం కోర్టులో నేదా తెలిసేది. రామ్మా మోగనా'

రామయ్యపంతులు ఖంగారుగా పెర ట్లోకి పరిగెత్తి సుబ్బమ్మతో 'నిజం కోర్టులో తెలుస్తుందంటూ నేమిటే? కొంపతీసి కేసు పెడతా నేమిటి? మనవాడుగాని నిజంగా కక్కుర్తి పడ్డాడో ఏమో? ఎలాగే?'

'ఎలాగే ఏమిటి? ఆ పిల్లాడికి మన ఆనందు పోలికలు లేకపోలేదు. వాళ్ళను యీ పూటకు ఉండమని బ్రతిమాలి వాడికి వైరివ్వండి.'

'అలా ఉంటావుగాని నీకు ఎన్ని తెలుసునే?'

* * *

తల్లితో కొడుకు అనే మాటలు వినలేక రామయ్యపంతులు చెవులు మూసు కున్నాడు.

'నాకు యిరవై ఎనిమిదేళ్ళున్నాయి. నాకూ అన్ని బాధ్యతలూ తెలుసు. కాని ఏం చెయ్యమంటావే అమ్మా? ఈ మోహిని మా రూంకి పాలు తెచ్చేది. ఎలాగో కలిసింది. తీరా ఆ పిల్లను అలా అన్యాయంగా వదిలెయ్యడానికి నాకు మనసొప్పలేదు. నాన్న మా సంగతులు చూడడు, మా అవసరాలు గమనించడు. ఆయన 'ఎంతసేపూ డబ్బు కావాలి. నే చేసిందాంట్లో తప్పేమిటి చెప్పు?''

'ఆనందుని పిలిచి చీవాట్లు పెట్టడానికి అతనికి మనస్కరించలేదు. 'ఏదో చేశావు గాని నాయనా, కొస్త మడీ ఆచారమూ ఉన్న శుద్ధమైన పిల్లను చూసుకోలేక పోయావా?'

రామయ్య పంతులుగారికి దుఃఖంలో నవ్వొచ్చింది. కోడలుచూస్తే అంత బాగు లేక పోవచ్చునుగాని మనవడ్ని ఎత్తుకో కుండా, ముద్దెట్టుకోకుండా ఆయన వుండ లేకపోయాడు. కొంత డబ్బు లంచంగా యిచ్చి మనవడ్ని ఒడుల్చుకోడం ఆయనకి మనస్కరించలేదు గడచిన రాత్రి ఆనేక ఘర్షణల తరువాత ఆయనకి మనవడ్ని ఉంచు కోడమే ఉత్తమంగా తోచింది

ఇంతలో పోష్టుమన్ ఒక ఉత్తరం యిచ్చి వెళ్ళిపోయాడు అది రామనాథం రాసింది. తను రమాదేవిని చేసుకుంటు న్నట్టూ - చెప్పకుండా తలపెట్టినందుకు క్షమించమంటూ రామయ్య పంతులుగారు కుర్చీలో కూలబడిపోయాడు

* * *

'ఆనాడు విన్న నానా మాటలూ అన్నాను. నన్ను క్షమించు బావా. కట్నాలూ కానుకలూ నాకు వద్దు - నా భాస్కరాన్ని నీపిల్లకు చేసుకుంటే చాలు నాకు డబ్బుమీద ఆశ పూర్తిగా చచ్చిపో యింది. నలుగురూ సుఖంగా ఉంటే చాలు. నువ్వు ఔనంటేనే గాని నేను ఒప్పుకోను బావా!' ఆంజనేయులు చేతులు పట్టుకుని రామ్మూర్తి పంతులు బ్రతిమాలుకున్నాడు.

'ఓ కోడలు అరవదీ, మరోపిల యింగ్లీషు నేర్చిన దొరసానీ.. వీళ్ళతో మా పార్వతి ఎలా ఉండగలుగుతుంది బావా!' అన్నాడు ఆంజనేయులు.

'నే నెలా ఉంటున్నాను అన్నయ్యా? స్నానం చెయ్యందే పచ్చి మంచినీళ్లు తాగ నెరగనే! యీ మాలకూడు ఎల్లా తింటు న్నాను?' అని సుబ్బమ్మగారు మొగుడి వైపు తిరిగి. 'మా అన్నయ్యకి మీ అంత కర్కశత్వం లేదు' రేపు వైశాఖంలో ముహూర్తం పెట్టించండి' అంది చిరు నవ్వుతో.

* * *

పెళ్ళికి వచ్చిన పిల్లలలో ఒకడికి యీ ముగ్గురు కొడుకులలో ఎవరికి పెళ్లో అర్థం కాలేదు సుబ్బమ్మగారి దగ్గరకు వెళ్ళి అడి గాడు

'అమ్మమ్మా! అమ్మమ్మా! ఎవరికి పెళ్లి?'

'నా ఆచారాలకీ మీ తాతగారి డబ్బుకీ పెళ్ళి నాయనా! ఈ పెళ్లి మా యిద్దరికీ జరిగింది'' అంది! ★

# ★ కాలక్షేపం ★

(5-వ పేజీ తరువాయి)

నిండా ఎర్రచీమలు ఏరు వరద వచ్చినట్టుగా పరుపునిండా ఆవరించాయి. పరుపు దులిపితే, పైనుంచి రాలుతున్నాయి భావశ్రీ గారు పారిజాతపుపూవుల కొమ్మల క్రిందపవళిస్తే, ఆ పారిజాత పుష్పములలోని తేనెను ఆరగించుటకై చేరిన చీమలు ఆ పువ్వుల లోనే పవళించి, ఆ పుష్పశయ్యానిద్ర విరమించి, ఆ పరుపుమీద వ్రాలడం ప్రారంభించాయి. భావశ్రీగారికి ఆ శయ్య అంపశయ్యలాగున ఉంది అర్థరాత్రివేళ ఆ చీమల పోరు దయ్యాలతో పోరుగా ఉంది. ఇక అక్కడ ఒక్క క్షణమైనా పరుంటే మాట దక్కదని అక్కడినుండి భావశ్రీ కందరాణీసమేతుడై కాందిశీకునింబోలె నిజ నివాసంబునకుం జనియె.

కాని, భావశ్రీకి ప్రబంధాలలో చెప్పిన వన్నీ అబద్ధాలని బోధపడింది. చక్కని పూలతీగెల పొదరిండ్లక్రింద నిద్రపోతే స్వర్గానికి బెత్తెడు ఎడంగా ఉంటుందనేమాట సత్యం కాదన్నాడు. "ఇక్కడి యీ లవలీనికుంజముల్" (ఇక్కడ ఉండే లవలీ అనే పూలతీగెలతో అల్లుకొనియున్న పొదరిండ్లు) చాలా సౌఖ్య ప్రదములైనవని అల్లసాని పెద్దన్నగారి మను చరిత్రలో వరూధిని చెప్పింది కాని, అవి నిజంగా సౌఖ్యముల్ కావన్నాడు, బ్రహ్మశ్రీ శ్రీవరసోమయాజి-ఇంటి దొంగసుఖముల సంగతి నాకు చెప్పవద్దన్నాడు "చెప్పకు విట్టి తుచ్ఛ సుఖముల్ విసాలపై తేనియల్' -అనేమాట నిజమని భావశ్రీతో సహా కందరాణి ఆమోదించింది ★


## హకల్ బెరిఫిన్

(మూలం : మార్క్ ట్వేన్)

వెల రూ. 2-0-0

## టామ్ సాయర్

వెల 2-0-0

పోష్టుఖర్చులు ప్రత్యేకం.

ఆంధ్ర గ్రంథమాల, మదరాసు 1.


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras.